::: " సుందరకాండ పఠనం " - కార్యక్రమ ప్రారంభంలో ... ::: (14.07.2021)

రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు - గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్

01. పల్లవి : ఇతడొకడే సర్వేశ్వరుడు ।
సిత కమలాక్షుడు శ్రీ వేంకటేశుడు ॥ ॥ ఇతడొకడే ॥

02. చరణం : పరమ యోగులకు భావ నిధానము ।
అరయ నింద్రాదుల కైశ్వర్యము ।
గరిమ గొల్లెతల కౌగిటి సౌఖ్యము ।
సిరులొసగే ఈ శ్రీ వేంకటేశుడు ॥ ॥ ఇతడొకడే ॥

03. చరణం : కలిగి యశోదకు కన్న మాణికము ।
తలచిన కరికిని తగుదిక్కు ।
అల ద్రౌపదికిని ఆపద్బంధుడు ।
చెలరేగిన ఈ శ్రీ వేంకటేశుడు ॥ ॥ ఇతడొకడే ॥

04. చరణం : తగిలిన మునులకు తపముల సత్ఫలము ।
ముగురు వేల్పులకు మూలము ।
వొగినలమేల్మంగ కొనరిన పతి ఇతడు ।
జిగిమించిన ఈ శ్రీ వేంకటేశుడు ॥ ॥ ఇతడొకడే ॥

- - -